


# రాముడి హుండీకి కనక వర్షం

98 రోజుల లెక్కింపులో రూ.2.12 కోట్లకు పైగా ఆదాయం

దేశ విదేశాల భక్తుల కానుకల వెల్లువ

హుండీ ఆదాయంలో సరికొత్త మైలురాయి

రామయ్యకు భక్తుల అపూర్వ కానుకలు

విదేశీ కరెన్సీతో మరింత ప్రత్యేకత

భక్తి చాటిన భక్తుల దాతృత్వం

భద్రాద్రి రామయ్య హుండీకి భక్తి వైభవం

భద్రాచలం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త):


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 29, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు


# విజృంభిస్తున్న.. విష జ్వరాలు

ఖమ్మం జిల్లాపై విషపడగ

ముంచుకొస్తున్న సీజనల్ వ్యాధులు

జిల్లా వ్యాప్తంగా 96 డెంగీ కేసులు

## స్వేర విహారం చేస్తున్న దోమలు

అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు జిల్లాను తడుపుతున్నాయి. అయితే ఈ వర్షాలతో పాటు జిల్లాకు సీజనల్ వ్యాధుల ముప్పు కూడా పొంచి ఉంది. డ్రైనేజీ,వీధులలో నిలిచిన మురుగునీరు కారణంగా దోమలు, స్వేర విహారంతో అప్పుడే వైరల్ జ్వరాలు డెంగ్యూ వంటి వ్యాధులు కలకలం మొదలైంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 96 డెంగీ కేసులు నమోదు కావడంతో జిల్లా ప్రజలలో భయాందోళనలు మొదలైంది. గత ఏడాది 268 డెంగీ కేసులు నమోదు అయిన అనుభవాలను మరిచిన జిల్లా యంత్రాంగం చేతులు కాలాక ఆకులు పట్టుకుందామా అనే చందంగా తయారైంది.

ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త )

కాగితాలకే పరిమితమైన పారిశుద్ధ్యం

నో ఫాగింగ్

నో పిచికారి

నామమాత్రపు డ్రైవ్ పైడేలు

చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు



సీఎస్‌లో...




# మున్సిపాలిటీలో.. అవినీతి తిమింగలాలు

ఫేక్ చలాన్లతో.. మున్సిపాలిటీ ఆదాయానికి గండి

300 గజాల స్థలానికి 200 గజాలకే చలాన్లు

బహుళ అంతస్తుల నిర్మాణాల్లోనూ చేతివాటం

అధికారుల స్వార్థానికి నిలయంగా మున్సిపాలిటీ?

ఇల్లందు, ప్రభాతవార్త : ఇల్లందు మున్సిపాలిటీలో అక్రమ వసూళ్లు, ఫేక్ చలాన్లు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలకు అనుమతులు వంటి ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్న కొందరు అధికారులు, సిబ్బంది అదనపు ఆదాయం కోసం నిబంధనలను పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**300 గజాలకు.. 200 గజాలకే చలాన్లు..!!**

మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, సంబంధిత రుసుముల చెల్లింపుల్లో కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 200 గజాల స్థలానికి 100 గజాలకే, 300 గజాల స్థలానికి 200 గజాలకే చలాన్లు



2వ పేజీలో...

# భద్రాచలం సీఐ నాగరాజు బదిలీ

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక గుర్తింపు

ప్రజలతో మమేకమైన అధికారిగా పేరు

భద్రాచలం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త): భద్రాచలం సీఐగా గత ఏడాది కాలంగా విధులు నిర్వహించిన ఎం. నాగరాజు బదిలీ అయ్యారు. సోమవారం సాయంత్రం మల్టీజోన్1 డీఐజీ చంద్రశేఖర్‌రెడ్డి జారీ చేసిన తాజా ఉత్తర్వుల్లో పలువురు సీఐలకు బదిలీలు కల్పించారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా భద్రాచలం సీఐ ఎం. నాగరాజును ఖమ్మం అర్బన్ పరిధి లోని ఖానా పురం హైవే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. భద్రాచలం సీఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతిభద్రతల

2వ పేజీలో...



# శాంతించిన గోదావరి

పెనుముప్పు తప్పినట్టే!

ఊపిరిపీల్చుకున్న పరివాహక ప్రాంతం

తగ్గుముఖం పట్టిన గోదారమ్మ

రైతులకు ఊరట

2వ పేజీలో...

# ఖమ్మంలో పోలీస్ కమిషనరేట్‌లో పలువురు సిఐలకు స్థానం చలనం

## ముగ్గురు సీఐలను ఐజీ ఆఫీస్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో పలువురు సిఐల బదిలీలు సోమవారం రాత్రి జరిగాయి. కాగా ఈ బదిలీలు జిల్లాలో తీవ్ర చర్చ నీయాంశంగా మారాయి. మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం పలువురు సిఐలను బదిలీ చేయగా, ముఖ్యంగా ఖమ్మం నగరంలో కీలక బాధ్యతల్లో పనిచేస్తున్న నలుగురు అధికారులకు స్థానచలనం కలిగింది. ఖమ్మం 2 టౌన్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న బొమ్మెర బాలకృష్ణ, ఖానాపురం హవేలీ ఎస్‌హెచ్‌ఓగా

2లో...

# మున్సిపాలిటీలో.. అవినీతి తిమింగలాలు

మొదటి పేజీ తరువాయి..




కట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంలో కొంత భాగం గండిపడుతోందని ఆరోపిస్తున్నారు.

### ఫేక్ చలాన్ సృష్టికర్త ఎవరు..?

అసలు రుసుములు చెల్లించకుండానే ఫేక్ చలాన్లు సృష్టించి మున్సిపాలిటీ రికార్డుల్లోకి చేర్చుతున్నారనే ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. గతంలోనూ ఇలాంటి ఫేక్ చలాన్ వ్యవహారం వెలుగులోకి వచ్చి ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు స్థానికంగా చర్చ జరిగింది. అయితే వారు తిరిగి విధుల్లోకి రావడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫేక్ చలాన్ల వ్యవహారంలో అసలు సూత్రధారులు ఎవరు? వాటిని పరిశీలించి ఆమోదించిన వారు ఎవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### దళారి 'చందమామ' హవా..?

మున్సిపల్ కార్యాలయంలో దళారీ వ్యవస్థ పెరిగిపోయిందని, 'చందమామ'గా ప్రచారంలో ఉన్న ఓ మధ్యవర్తి అధికారులతో సన్నిహితంగా ఉంటూ పనులు చక్కబెడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు కాసుల వల వేసి, నిబంధనలకు విరుద్ధమైన పనులను సైతం సులభంగా పూర్తి చేయిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### బహుళ అంతస్తుల నిర్మాణాల్లోనూ చేతివాటం

టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాల విషయంలోనూ చేతివాటం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు ఒక రకంగా తీసుకుని నిర్మాణాలు మరో రకంగా చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించిన వాటిపై తనిఖీలు, నోటీసులు, తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

### టౌన్ ప్లానింగ్‌లో 'టక్కరి దొంగ' దొరికేనా?

మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటైన భవన నిర్మాణ అనుమతులు, రుసుముల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చలాన్ల వివరాలు, బ్యాంకు చెల్లింపులు, మున్సిపల్ రికార్డులు, భవన అనుమతుల దరఖాస్తులను సమగ్రంగా పరిశీలిస్తే అసలు వ్యవహారం బయటపడే అవకాశం ఉందని అంటున్నారు.

### ఆర్డీవో, కలెక్టర్ స్పందిస్తారా..!!

మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా గతంలో వెలుగు చూసిన ఫేక్ చలాన్ల వ్యవహారంతో పాటు ప్రస్తుత ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం కలిగించే విధానాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ యూనియన్ నాయకుడు

# నున్న మాధవ రావు గుండెపోటుతో అకాల మరణం

**పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మంత్రి తుమ్మల.**



**ప్రభాతవార్త గాంధీచౌక్ సెప్టెంబర్ 28:** సోమవారం ఉదయం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో గుండెపోటుతో నున్న మాధవరావు మరణించారు. మాధవరావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మినీ ట్రాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా, ఐ ఎన్ టి యు సి నాయకులుగా గత 40 సంవత్సరాల నుంచి కార్మికులకు సేవలందిస్తున్నారు. మాధవ రావు మృతి వ్యవసాయ మార్కెట్ కార్మికులకు తీరని లోటు అని.మాధవరావు మరణ వార్త విన్న వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాదులోని ఆసుపత్రికి చేరుకునీ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఎడ్లబండ్ల ముఠాకు కార్మిక నాయకుడిగా అంచలంచలుగా ఎదిగిన నున్న మాధవరావు కార్మిక పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఎడ్లబండ్ల స్థానంలో ఆటోలు ట్రాలీలు వచ్చిన, ఆయన కార్మికుల పక్షం విడలేదని నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని వద్దిరాజు రవిచంద్ర నివాళులర్పించారు. కార్మికుల అందరి అభిమానులు చూరగొన్న మాధవరావు హఠాత్ మరణం కార్మిక వర్గానికి తీరనిలోటు అని పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఘనంగా పగడాల నాగరాజు జన్మదిన వేడుకలు



**ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 28.** ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగర నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఖమ్మం కార్పొరేషన్ పలు డివిజన్ లలో అన్నదానం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో పగడాల నాగరాజు స్వయంగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజు వేడుకలను ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు.ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో పగడాల నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి నాయకులు, కార్యకర్తలు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, కార్పొరేటర్లు మబ్బుల్, తోట రామారావు, కూరాకుల వలరాజు ,ముక్కల కమల కార్మిక విభాగం జిల్లా నాయకుడు పాషా, పార్టీ నాయకురాలు షకీనా, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు. బల్లేపల్లిలోని మదర్ థెరిసా మానసిక దివ్యంగుల ఆశ్రమం లో సిగ రమేష్, రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల మరియు బ్రేడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని పగడాల నాగరాజు ప్రారంభించారు.దివ్యంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గాయత్రీ మానసిక దివ్యాంగుల అనాథాశ్రమంలో కొంపెల్లి కొంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పగడాల నాగరాజు పాల్గొని స్వయంగా భోజనం వడ్డించారు.శ్రీనివాస్ నగర్‌లోని నేను వున్నాను వృద్ధాశ్రమం లో సాగర్ ,నాగరాజు ,జావేద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా స్వయంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, న్యాయవాదులు బిచ్చలా తిరుమల రావు ,మేకల సుగుణారావు పాలడుగు పాపారావు ,కొప్పెర నర్సింహారావు ,దడాల రఘు ,కోడి లింగయ్య,ఖయూమ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పగడాల నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాచలం సీఐ నాగరాజు బదిలీ

మొదటి పేజీ తరువాయి..

విషయంలో రాజీపడకుండా విధులు నిర్వహించిన ఆయన పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన భద్రాచలంలో పండుగలు, ఉత్సవాలు, రద్దీ సమయాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు కృషి చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రజలతో నేరుగా మమేకమై అందుబాటులో ఉండటంతో సీఐ నాగరాజుకు స్థానికంగా మంచి గుర్తింపు లభించింది. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజల పట్ల మానవీయ దృక్పథాన్ని ప్రదర్శించిన అధికారిగా పలువురు ఆయన సేవలను గుర్తుచేసుకుంటున్నారు.

# ఖమ్మంలో పోలీస్ కమిషనరేట్‌లో పలువురు సిఐలకు స్థానం చలనం

మొదటి పేజీ తరువాయి..

పనిచేస్తున్న రడం భానుప్రకాష్, ఖమ్మం ట్రాఫిక్ పిఎస్ ఎస్‌హెచ్ఓగా ఉన్న బెల్లం సత్యనారాయణకు అధికారులు నూతన పోస్టింగ్‌లు కేటాయించకపోవడం పోలీసు వర్గాల్లో చర్చకు దారి తీసింది.బదిలీ అయిన ఈ అధికారులను హైదరాబాద్‌లోని మల్టీ జోన్1 ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. మరోవైపు నగరంలోని వివిధ స్టేషన్లకు కొత్త సిఐలను నియమించారు. సీఎస్‌బీలో పనిచేస్తున్న జ్ఞానదృష్టి రామకృష్ణను ఖమ్మం 2 టౌన్ ఎస్‌హెచ్ఓగా, ఇంటెలిజెన్స్ విభాగం నుంచి వచ్చిన ఎండి. సాధిక్ పాషాను ఖమ్మం 1 టౌన్ ఎస్‌హెచ్ఓగా నియమించారు. అలాగే ఖమ్మం I టౌన్ ఎస్‌హెచ్ఓగా ఉన్న తటిపాముల కరుణాకర్‌ను విఆర్ కు పంపి, రఘునాథపాలెం పిఎస్ అటాచ్‌మెంట్ ఇచ్చారు. ఉమెన్ పిఎస్ ఎస్‌హెచ్ఓగా ఉన్న నల్లమోతు చిట్టిబాబును ఖమ్మం త్రీ టౌన్ ఎస్‌హెచ్ఓగా బదిలీ చేయగా, ఖమ్మం త్రీ టౌన్ ఎస్‌హెచ్ఓ జిల్లేళ్లమూడి మోహన్‌బాబును కూడా ఐజీ ఆఫీస్‌కు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే సిటిసిలో ఉన్న కాగిటోజు శివప్రసాద్‌ను ట్రాఫిక్ పిఎస్ ఎస్‌హెచ్ఓగా నియమించారు. అదేవిధంగా భద్రాచలం టౌన్ సిఐగా పనిచేస్తున్న ఎం నాగరాజు ఖానాపురం హవేలీ సిఐగా నియమించారు.ఒకేసారి ఈ స్థాయిలో బదిలీలు జరగడం, అందులోనూ కీలక సీఐల్లో ముగ్గురికి స్థానచలనం కలిగి పోస్టింగ్ ఇవ్వకపోవడం ఖమ్మం నగర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# శాంతించిన గోదావరి

**పెనుముప్పు తప్పినట్టే!**

**ఊపిరిపీల్చుకున్న పరివాహక ప్రాంతం**

**తగ్గుముఖం పట్టిన గోదారమ్మ**

**రైతులకు ఊరట**

**భద్రాచలం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త)**



ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా శాంతించింది. ఎగువ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ప్రవాహం తగ్గింది. సోమవారం రాత్రి 7 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి 36.4 అడుగుల వద్ద ప్రవహించింది. దిగువకు 6,33,531 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తున్నట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలియజేశారు. ఉపనదుల్లోనూ వరద ఉధృతి తగ్గడంతో గోదావరిలో ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. కొద్ది రోజులుగా పెరుగుతున్న వరదతో ఆందోళన చెందిన పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.పంటలు నీట మునిగే ప్రమాదంపై ఆందోళన చెందిన రైతులకు తాజా పరిస్థితి కొంత ఊరటనిచ్చింది. అయితే ఎగువ ప్రాంతాల్లో మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ప్రవాహం తిరిగి పెరిగే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది. ప్రస్తుతం గోదావరి శాంతించడంతో భద్రాద్రి పరివాహక ప్రాంతాల్లో ఉపశమన వాతావరణం నెలకొంది.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై ఆరోపణలు

## 380 మంది పాత లబ్ధిదారులకు న్యాయం చేయాలి: కనకేష్ పటేల్

**పాల్వంచ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

నవభారత్ ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నాయని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆరోపించారు. 2023లో 1,976 మంది అర్హులను పరిశీలించి, అధికారుల సమక్షంలో డ్రా నిర్వహించి 380 మందిని ఎంపిక చేసి స్లిప్పులు ఇచ్చారని తెలిపారు. అయితే ఇటీవల మళ్లీ 360




మందికి డ్రా నిర్వహించడం వెనుక కారణాలను అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎంపికైన 380 మంది అర్హతపై అనుమానాలుంటే విచారణ జరిపి అనర్హులను తొలగించాలి తప్ప, మొత్తం జాబితాను పక్కన పెట్టడం సరికాదన్నారు. నవభారత్‌లో ఉన్న ఇళ్ల సంఖ్య, పాత 380 మంది, కొత్తగా ఎంపిక చేసిన 360 మంది వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని కోరారు. పాత లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే హైకోర్టును ఆశ్రయించడంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మారుముళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కాంపెల్లి నవీన్, కడలి సత్యనారాయణ, గుగులోత్ శ్యామ్‌కుమార్, కాంపెల్లి భార్గవ్ నితీష్, కడలి రామకృష్ణ, గజేంద్రుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

### కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

**పాల్వంచ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్వాల పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:**

ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చాంద్ పాషా మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలియజేసే బాధ్యత పాలకులపై ఉందన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటం, ఆలోచనలు భగత్ సింగ్ చూపిన కార్యచరణ నేటి స్ఫూర్తికి ప్రతిరూపంగా విద్యార్థులు, యువత ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చల్లగుండ్ల సతీష్, సురేష్, గోపి, మోహన్, యాకూబ్ పాషా, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కార్యదర్శుల ఇష్టారాజ్యం..!

### మండలంలో అస్తవ్యస్తంగా పంచాయతీల పాలన..!

### పంచాయితీ కార్యదర్శులపై కొరవడిన పర్యవేక్షణ...!

**ములకలపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండలంలో పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 20 గ్రామ పంచాయతీలు ఉండగా.. ములకలపల్లి, పాతగుండాలపాడు, మాధారం, చాపరాలపల్లి పంచాయతీలకు పూర్తిస్థాయి కార్యదర్శులు లేకపోవడంతో ఇన్‌చార్జ్‌లతోనే పాలన సాగుతోంది. ఇతర కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయా పంచాయతీలకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేని పరిస్థితి నెలకొంది. పూర్తిస్థాయి కార్యదర్శులు ఉన్న పంచాయతీల్లోనూ కొందరు స్థానికంగా ఉండటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం కార్యాలయ పరిధిలో అందుబాటులో ఉండాల్సి ఉన్నప్పటికీ..పాల్వంచ, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇతర ధ్రువపత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆరోపణలు ఉన్నాయి. పారిశుధ్య పనుల పర్యవేక్షణలోనూ లోపాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కొందరు సిబ్బంది విధులకు హాజరుకాకుండానే యాప్‌లో హాజరు నమోదు చేస్తున్నారనే ఆరోపణలపైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మండలస్థాయి అధికారులు కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో పంచాయతీలపై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వస్తున్నాయి. దీంతో పంచాయతీ పాలనపై అధికారుల పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు.. పంచాయతీ అధికారులు, సిబ్బంది విధిగా హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ ఎడవల్లి కృష్ణకు ఘన సన్మానం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి. పద్మ ఆధ్వర్యంలో ఇటీవల డాక్టరేట్ పొందిన డాక్టర్ ఎడవల్లి కృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ జే. మాధవి, డాక్టర్ డి. రమేష్, డాక్టర్ ఏ. అరుణకుమారి, డాక్టర్ వి. కామేశ్వరరావు, డాక్టర్ డి. శ్రీనివాసరావు, డాక్టర్ లియాజ్ పర్వీన్, శ్రీదేవి, లీల సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



**కొణిజర్ల సెప్టెంబర్ 28 ప్రభాత వార్త:**

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన దుర్ఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామ సమీపంలోని స్వర్ణ భారతి కోల్డ్ స్టోరేజ్ ఎదురుగా సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు మృతుని బంధువుల కథనం ప్రకారం...మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు (శాంతి నగర్) కు చెందిన కూరగాయల వ్యాపారి మాడపాటి నరసింహారావు(35) తెల్ల వారుజామున ద్వి చక్ర వాహనంపై ఖమ్మం వెళ్ళి మార్కెట్ లో కూరగాయలు కొనుగోలు చేసి బైక్ పై తిరిగి వైరా వస్తుండగా గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీకొట్టడంతో తల భాగం నుజ్జు నుజ్జు కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మల్లారంలో వి వి జి రామ్ జి గ్రామసభ



**తల్లాడ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో వి బి జి రాంజీ మొదటి గ్రామ సభ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించారు కేంద్ర ప్రభుత్వం గతంలో పథకాన్ని పేరు మార్చిన నేపథ్యంలో తొలిసారిగా పనులు మంజూరు చేయడం కోసం గ్రామసభ నిర్వహణకు శ్రీకారం చుట్టింది ఈ సందర్భంగా గ్రామ మ్యాపింగ్ చేసి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా ఫీల్డ్ అసిస్టెంట్ పీపుల్లయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో కోతుల బెడద

### 25 సంవత్సరాల నుండి పట్టించుకునే నాధుడే కరువు

### ప్రజావాణిలో ఫిర్యాదు

**తల్లాడ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని 25 సంవత్సరాల నుండి కోతుల గురించి పట్టించుకునే నాధులే కరువయ్యారని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఆపద వెంకటరామారావు బొమ్మగాని రామనాథం వార్డ్ సభ్యుడు




కొన్నావ్ కృష్ణయ్య ప్రజావాణిలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజుకు ఫిర్యాదు చేశారు గ్రామంలో కోతులు బెడద ఎక్కువైందని ఇండ్లలోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరు ఆసుపత్రి పాలయ్యారని వాపోయారు 25 సంవత్సరాల నుండి కోతుల సమస్య ఎక్కువైందని అధికారులు చొరవ చూపి కోతుల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు




# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**డివిజన్ అధికారులను ఆదేశించిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

భద్రాచలం, సెప్టెంబర్ 28(ప్రభాతవార్త):

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ



పథకాలు, నిరుద్యోగులు, వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులు ప్రజలు సమర్పించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ.. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపట్టి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపాలని, పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సుధీర్, డీపీవో భగవాన్‌రెడ్డితో పాటు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ అర్జీలకు త్వరిత పరిష్కారం

**యూనిట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి: డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన**

భద్రాచలం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త):



గిరిజన దర్బార్‌లో స్వీకరించిన అర్జీలను సంబంధిత యూనిట్ అధికారులు పరిశీలించి అర్హులైన గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆమె గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. పోడు భూములకు పట్టాలు, పట్టాల ఆన్‌లైన్ నమోదు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై విద్యుత్, బోర్లు, మోటార్లు, భూ సమస్యలు, రహదారులు, విద్యుత్, సోలార్ విద్యుత్ సౌకర్యం, స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం వంటి సమస్యలపై గిరిజనులు అర్జీలు సమర్పించారు. మత్స్య సొసైటీల ఏర్పాటు, వితంతు, ఒంటరి మహిళలు, ఆసరా పింఛన్లు, ఉపాధి శిక్షణ, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సహాయం కోరుతూ కూడా దరఖాస్తులు వచ్చాయి. గిరిజన దర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేక రిజిస్టర్‌తో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హుల సమస్యలను పరిష్కరిస్తామని చందన తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ ట్రైబల్ వెల్ఫేర్ ఆనంద్‌కుమార్, ఈఈ మధుకర్, ఏడీఎంఅండ్‌హెచ్‌వో సైదులు, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, ఏపీవో పవర్ వేణు, పరిపాలనాధికారి సున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బెక్కంటి సేవలు అభినందనీయం

**పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం**

భద్రాచలం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త):

మండల విద్యాశాఖ అధికారిగా బెక్కంటి శ్రీనివాసరావు అందించిన సేవలు అభినందనీయమని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొనియాడారు. ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా భద్రాచలం మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. జాన్సన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఎంఈఓగా బెక్కంటి శ్రీనివాసరావు చక్కటి పరిపాలన అందించడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని జాన్సన్ పేర్కొన్నారు. మాజీ ఎంఈఓ టి. రమ మాట్లాడుతూ కేవలం రెండు నెలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆయన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులను శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ అనంతరం ఆయన సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**ప్రజావాణిలో పలువురు సర్పంచులు వినతి**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)

దుమ్ముగూడెం మండల కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ను నిర్మించాలని పలువురు సర్పంచులు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజురోజుకీ పెరుగుతున్నందున దయచేసి కేంద్రం ఎంతో అవసరమని వారు తెలిపారు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని భద్రాచలం ఇతర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకునేందుకు అనేక అవస్థలు పడుతున్నారని ఆర్థిక స్తోమత లేక మృత్యువాత పడుతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు సంబంధిత అధికారులు స్పందించి దుమ్ముగూడెం మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని త్వరితగతిన నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలంలోని పలువురు సర్పంచులు పాల్గొన్నారు

## ఎస్ జి టి ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ జి పి ఉపాధ్యాయులపై పని భారాన్ని ఒత్తిడిని తగ్గించాలంటూ పలువురు ఉపాధ్యాయులు సోమవారం నిరసన తెలిపారు నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాల వద్ద జరిగిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ఎస్ జి టి ఉపాధ్యాయులు తమ నిరసన తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొరసా చిట్టిబాబు సోందే రత్నాకర్ పూణెం దేవి ఎస్ వీరస్వామి సోడే సత్యప్రసాదరావు సోడే కృష్ణార్జునరావ్ వట్టం శ్రీను మర్మం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై తల్లులకు అవగాహన

**పెద్దనల్లబెల్లిలో పోషణ మాసోత్సవం**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)

మండల పరిధిలోనిపెద్దనల్లబెల్లి గ్రామంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు పిల్లలు గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూపర్‌వైజర్ సుశీల అన్నారు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు, కుటుంబ సభ్యులకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారుచిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో తీసుకోవాలనీ ఎఫర్ట్ సంస్థ లీలా అన్నారు చిన్నారుల శారీరక ఎదుగుదలతో పాటు వారి నేర్చుకునే సామర్థ్యం,ఒ మానసిక వికాసం భవిష్యత్ ఉత్పాదకతపై పోషకాహార కీలక ప్రభావం చూపుతుందని తెలిపారు గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన, ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మెరుగుపరవడంతో పాటు తక్కువ బరువుతో శిశువులు జన్మించే అవకాశాలను తగ్గించవచ్చని వివరించారుఅనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు చిన్నారులలో విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా పనిచేయాలని సుశీల సూపర్‌వైజర్ సూచించారు పిల్లల పోషణతో పాటు వారి ప్రారంభ విద్య ఆరోగ్య అలవాట్లపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు అంగన్‌వాడీ టీచర్లు గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు



# నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడి

**శాస్త్రీయ పద్ధతులతో విత్తనోత్పత్తి చేపట్టాలి**

**శాస్త్రవేత్తలు ప్రశాంత్, భరత్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవడంతో పాటు శాస్త్రీయ పద్ధతులను పాటించి విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వరంగల్ ప్రాంతీయ విత్తనోత్పత్తి అధికారి డాక్టర్ వై. ప్రశాంత్, భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ టి. భరత్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సోమవారం రైతులకు వరి విత్తనోత్పత్తి సాంకేతికతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీజేటీఎయూ-నాబార్డు-సహకార సంఘాల ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ వై. ప్రశాంత్, డాక్టర్ టి. భరత్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు విత్తనోత్పత్తి



విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు. డాక్టర్ వై. ప్రశాంత్ మాట్లాడుతూ వరి విత్తనోత్పత్తి సమయంలో విత్తన రకాన్ని బట్టి తగిన వేరుపాటు దూరాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విత్తన పంటలో ఇతర రకాల మొక్కలు కలవకుండా ఎప్పటికప్పుడు పొలాన్ని పరిశీలించాలని, కల్తీ మొక్కలను గుర్తించి తొలగించాలని వివరించారు. విత్తన పంటను ఎంపిక చేసుకునే దశ నుంచి కోత, నిల్వ వరకు ప్రతి దశలోనూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్రీయ సాంకేతికతలను అవలంబించాలని సూచించారు. పీజేటీఎయూ-నాబార్డు-సహకార సంఘాల ప్రాజెక్టు ద్వారా రైతులను విత్తనోత్పత్తి దిశగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి వాటిని ఇతర రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానికంగా నాణ్యమైన విత్తనాల లభ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు మాట్లాడుతూ మంచి దిగుబడులకు నాణ్యమైన విత్తనం ప్రాథమిక అవసరమని అన్నారు. రైతులు విత్తనాల ఎంపికలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రజా వాణిలో ప్రజల అర్జీలు**

**స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 28: (ప్రభాత వార్త)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల



అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి ృ తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీకి నిరసనగా ఖమ్మంలో కాంగ్రెస్ మహా ధర్నా

**సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం**

**జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్**

**ఖమ్మం కలెక్టర్ కు వినతి**

ఖమ్మం సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:

ఏఐసీసీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు. ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించరాదని, ప్రతి అభ్యంతర దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, ఎన్నికల



ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు. రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చూడటానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ ృనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, అసిఫ్ , రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబో యిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్లు మట్టూరి వేంకటేశ్వరరావు, దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్లు వెన్నుపూసల సీతారాములు, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, దండ్ద కారి వేంకటేశ్వరరావు, మిక్కిలినేని మంజుల నరేంద్ర, లకవత్ సైదులు నాయక్, ముక్తార్, కమర్తపు మురళి, పల్లెబోయిన భారతి చంద్రం, పైడిపల్లి సత్యనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ ఏలూరి రవికుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు , బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప్రజాస్వామిక వాదులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు ఎంపికైన 42 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ విప్రో అనుబంధ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ కు తమ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ రంగం వైపే కాకుండా కోర్ బ్రాంచ్‌లకు సంబంధించిన ఉద్యోగాల వైపు కూడా ఉద్యోగ అవకాశాలను అన్వేషించడం ద్వారా సమాజంలో సమతుల్యత పాటించవచ్చని సూచించారు. ప్రొడక్షన్, మ్యానుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. చెన్నయ్ , బెంగుళూరు లో గల విప్రో సంస్థ ప్లాంట్‌లకు నిర్వహించిన ప్రాంగణ



నియామకాలలో ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ., విభాగాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి హర్షం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైని ఉద్యోగానికి గాను ఎంపికైన విద్యార్థులకు 2.5 లక్షల వార్షిక ఆదాయం, పి.యఫ్, ఇన్సూరెన్స్ లతో పాటు ఇతర అలవెన్సులు అందుతాయని కళాశాల వైస్!!చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కోర్ బ్రాంచ్‌లు మనుగడ కష్టకాలమైన ఈ రోజులలో కూడా తమ విద్యార్థులకు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు దక్కించడంలో విజయం సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఎంబడెడ్ సిస్టమ్స్, వి.ఎల్.యస్.ఐ., డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై తమ కళాశాలలో అందించిన నిరంతర శిక్షణా తరగతులు ఈ విజయానికి తోడ్పడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..**

**నాగరాజు చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ.**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 28: (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ పరిధిలోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన ఏకీకృత వేతనంపై పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రకటన ద్వారా ఆఫీస్ అసిస్టెంట్/క్లర్క్, ఆఫీస్ ప్యూన్ (మున్షీ/అటెండెంట్) పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. ఆఫీస్ అసిస్టెంట్/క్లర్క్ (03 పోస్టులు) లకు డిగ్రీ అర్హతతో పాటు ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, డేటా ఎంట్రీ నైపుణ్యాలు ఉండాలని, ఆంగ్ల టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్ (45 ప్ర.ని. స్పీడ్) ఉత్తీర్ణులై ఉండాలని, ఫైళ్ల నిర్వహణపై అవగాహన ఉండాలని, నెలకు రూ. 20,000 వేతనం అందించబడుతుందని చైర్మన్ అన్నారు. ఆఫీస్ ప్యూన్ మున్షీ/అటెండెంట్ (02 పోస్టులు) లకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, నెలకు రూ. 15,000 వేతనం అందించబడుతుందని తెలిపారు. తేదీ 01092026 నాటికి అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎస్సీ , ఎస్టీ, బిసి, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు (పి హెచ్ సి) 10 సంవత్సరాల వయోసడలింపు వర్తిస్తుందని చైర్మన్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సీల్ చేసిన కవరుపై "దరఖాస్తు చేస్తున్న పోస్టు పేరును" స్పష్టంగా పేర్కొంటూ "చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఖమ్మం" అనే చిరునామాకు కేవలం పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపించాల్సి ఉంటుందని, నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని చైర్మన్ అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు తేదీ. 17102026 సాయంత్రం 5.00 గంటలలోగా అందాలని, గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు, అలాగే తపాలా/కొరియర్ ఆలస్యానికి కార్యాలయం బాధ్యత వహించదని అన్నారు. ఎంపిక ప్రక్రియ, రాత పరీక్ష/స్కిల్ టెస్ట్/మౌఖిక పరీక్షల తేదీల వివరాలను కేవలం ఖమ్మం జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే తెలియజేస్తారని, వ్యక్తిగత సమాచారం పంపబడదని, పోస్టుల ఎంపికపై నిర్ణయం పూర్తిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గారిదే తుది నిర్ణయమని ఆ ప్రకటనలో చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ పేర్కొన్నారు.

# వెల్నెస్ సెంటర్లో డాక్టర్, మందులు కొరత

## ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ కి వినతిపత్రం

ఖమ్మం వైద్య విభాగం, సెక్టెంబర్ 28(ప్రభాత వార్త )




ఖమ్మం జిల్లాతెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు, సీనియర్ సిటిజన్స్ అయిన పెన్షనర్స్ పడుతున్న పలు ఇబ్బందులను ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ యం.నరేందర్కి వివరించి వినతిపత్రం అందచేశారు . ముఖ్యంగా మందులు, స్పెషలిస్ట్ డాక్టర్లు లేని కొరత మొదలైన సమస్యల గురించి చర్చించారు . సీనియర్ సిటిజన్స్ కి బిపి, ప్రోస్టేట్ వ్యాధులకు సరియైన మందులు ఇవ్వకపోవడం వల్ల వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు . వెంటనే నరేంద్ర స్పందించి తన పరిధిలో ఉన్న సదుపాయాలని అందేట ట్లు చూస్తానని, మందుల కొరత గురించి ప్రభుత్వానికి రాసి తెప్పించుకుంటానని ఆసుపత్రిలో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్లను రోజుకొకరు చొప్పున వెల్నెస్ సెంటర్లో ఏర్పాటు చేస్తానని, ఈసీజీ , ఇతర పరీక్షలను సీనియర్ సిటిజన్స్ కి ఓపి వరుసలో నిలబడకుండా డైరెక్ట్ గా అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపీచంద్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, పి ఝాన్సీ కుమారి, పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, వి మోహన్, కే వెంకట రామారావు, వి అంజయ్య, కె వెంకటేశ్వరరావు, ఎం గణపతి, రాజేంద్రప్రసాద్, తాళ్లూరు వెంకటేశ్వర్లు, స్వామి, టి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## జాగ్రత్తే ప్రాణ రక్షణ

**మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు**

**వారి ప్రాణాలే ముద్దు**

**బాధ్యతాయుతమైన తల్లిదండ్రులే పిల్లలకు నిజమైన రక్షణ**

**తల్లిదండ్రులు... ఒక్కసారి ఆలోచించండి**

పాల్వంచ, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త:



ప్రభుత్వం, పోలీసులు ఎన్నిసార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, కఠిన నిబంధనలు అమలు చేసినా, జరిమానాలు విధించినా కొందరు ఇప్పటికీ 18 సంవత్సరాలు నిండని పిల్లలకు బైక్‌లు, స్కూటీలు ఇస్తున్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా ప్రతి సంవత్సరం అనేక మంది పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.!!పిల్లలను ప్రేమించడం అంటే వారు అడిగిన ప్రతిదీ ఇవ్వడం కాదు! వారి భద్రతను కాపాడే నిర్ణయాలు తీసుకోవడం. మైనర్ పిల్లలకు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన, వాహనం నడిపే అనుభవం ఉండదు. దీంతో వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

**ఒక్కసారి ఆలోచించండి...?**

ఒక చిన్న పని కోసం మీ బిడ్డను ద్విచక్ర వాహనంపై పంపించడం నిజంగా అంత అవసరమా? ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం తీరని విషాదానికి కారణమవుతుంది.!!18 సంవత్సరాలు నిండని పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ బైక్, స్కూటీ లేదా ఇతర మోటారు వాహనాలు ఇవ్వవద్దు. చట్టాన్ని గౌరవించండి. మీ పిల్లలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడండి.

## విద్యార్థిని విద్యార్థులతో... మాదకద్రవ్య రహిత ప్రతిజ్ఞ

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 28(ప్రభాతవార్త):

మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచార కార్యక్రమంను అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వపు సామాజిక న్యాయ సాధికారత శాఖ (మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్) ప్రారంభించిన నషా ముక్త్ భారత్ అభియాన్(ఎన్ఎంబిఏ) కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుతో కలిసి మాదకద్రవ్యరహిత (నషాముక్త్) ప్రతిజ్ఞను చేశారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు అవగాహన సదస్సులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నాజ్నిన్ తబ్సుం మాట్లాడుతూ యువతి యువకులు. విద్యార్థులు. మత్తు పదార్థాల వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యా... క్రీడల్లో... ఆసక్తిని పెంపొందించుకొని. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. శారీరక మానసిక వికాసానికి విద్యార్థి దశ అత్యంత కీలకమని. ఉజ్వల భవిష్యత్తుకు దురలవాట్లను దరిచేరనియొద్దని కోరారు. యుక్త వయస్సులో జరిగే శారీరక మానసిక మార్పులు. వ్యక్తిగత పరిశుభ్రత. వివిధ ఆరోగ్య సమస్యలపై బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



# ప్రజావాణి లక్ష్యం గొప్పదే...అమలులో ఎందుకీ నిర్లక్ష్యం?

**ప్రజల సమస్యల**

**పరిష్కారమే ధ్యేయమైతే**

**అధికారుల అలసత్వం ఎందుకు?**

**ఆరు వారాల్లో కేవలం 57**

**దరఖాస్తులు...**

**అవగాహన లోపమా? లేక**

**వ్యవస్థ వైఫల్యమా?**

**సకాలంలో హాజరుకాని**

**అధికారులు...**

**ఖాళీ కుర్చీలతో**

**కనిపించిన ప్రజావాణి**

పాల్వంచ, సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త):

ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశం ఎంత గొప్పదో, అమలు మాత్రం అంతగా కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టరేట్ తరహాలో మండల స్థాయిలో కూడా ప్రజావాణి ప్రారంభించినప్పటికీ, పాల్వంచ మండలంలో నిర్వహణ తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. ప్రజావాణి ప్రారంభమై ఆరు వారాలు పూర్తవుతున్నా, కార్యక్రమంపై ప్రజల్లో పెద్దగా అవగాహన కల్పించలేకపోయారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు మొత్తం 57 దరఖాస్తులు మాత్రమే రావడం దీనికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఒక మండలంలో వందలాది సమస్యలు ఉన్నా, కేవలం 57 ఫిర్యాదులే రావడం వెనుక కారణాలేమిటన్నది అధికార యంత్రాంగం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామ పంచాయతీల్లో




ప్రజావాణిపై విస్తృత ప్రచారం జరిగిందా? పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించారా? లేక ప్రజావాణి గురించి గ్రామస్థాయిలో సరైన సమాచారం చేరలేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు, గ్రామాల్లో సమస్యలే లేవా? లేక ప్రజలు దరఖాస్తు చేసినా స్పందన ఉండదనే భావనతో వెనుకంజ వేస్తున్నారా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇక సోమవారం పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొందరు అధికారులు సకాలంలో హాజరుకాకపోవడం విమర్శలకు దారితీసింది. కార్యక్రమం ప్రారంభమైనా పలు శాఖలకు చెందిన కుర్చీలు



ఖాళీగా కనిపించాయి. కొందరు అధికారులు ఆలస్యంగా రావడంతో సమస్యలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు నిరీక్షించాల్సి వచ్చింది. "వారానికి ఒకసారి మాత్రమే జరిగే ప్రజావాణికే అధికారులు సమయపాలన పాటించకపోతే, ప్రజల సమస్యల పరిష్కారంపై ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తారు?" అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, కొన్ని శాఖలకు వచ్చిన దరఖాస్తులు 40 రోజులు దాటినా పరిష్కారం కాకపోవడం కూడా చర్చనీయాంశమైంది. ఫిర్యాదులు స్వీకరించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**ఆరు వారాల్లో ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు:**

మొదటి వారం - 23రెండో వారం - 17మూడో వారం - 10నాలుగో వారం - 4ఐదో వారం - 1ఆరవ వారం - 2ఈ గణాంకాలు ప్రజావాణిపై ప్రజల్లో ఆసక్తి క్రమంగా తగ్గుతోందనే సంకేతాలను ఇస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజావాణి లక్ష్యం ప్రజలకు న్యాయం చేయడం. అయితే ఆ లక్ష్యం నెరవేరాలంటే అధికారులు సమయపాలన పాటించడం, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించడం, గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరం. లేకపోతే ప్రజావాణి కేవలం దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజావాణికి హాజరవ్వని వారిపై చర్యలు**
**ఎంపీడీవో రాజారావు**

పాల్వంచ: ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరుకాని అధికారులపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ ఎంపీడీవో పి. రాజారావు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సహించబోమన్నారు. ప్రజావాణి రోజున హాజరవ్వని అధికారులకు నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే మెమోలు కూడా జారీ చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఏ శాఖకు చెందిన అధికారి అయినా ప్రజావాణికి తప్పనిసరిగా సకాలంలో హాజరై ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజారావు సూచించారు. ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## సీఈసీ రాజీనామాకు ఏఐఎల్‌యూ నిరసన

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం వ్యవహారశైలిని నిరసిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు ఎదుట నిరసన చేపట్టారు. ఏఐఎల్‌యూ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు జరిగిన కార్యక్రమానికి జిల్లా కోర్టు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.పురుషోత్తంరావు అధ్యక్షత వహించారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు జె.శివరాంప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పి.కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ పేరుతో పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం ప్రజల ఓటు హక్కును ప్రభావితం చేస్తుందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామా చేయకపోతే పార్లమెంట్ ద్వారా తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు. బీఆర్ఎస్ లీగల్ కౌన్సెల్ ఎస్.అనుదీప్ మాట్లాడుతూ ఓటు హక్కుకు సంబంధించిన ప్రక్రియలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలను పునఃపరిశీలించాలని అన్నారు. కాంగ్రెస్ లీగల్ సెల్ కౌన్సెల్స్ వై.యుగేందర్, డి.ప్రసాద్‌తో పాటు పలువురు న్యాయవాదులు, ఏఐఎల్‌యూ నాయకులు పాల్గొన్నారు.



## ఇల్లందు క్రాస్‌రోడ్‌లో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి

**గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు జేఏసీ వినతి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లందు క్రాస్‌రోడ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జేఏసీ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ ఇల్లందు క్రాస్‌రోడ్ ప్రధాన కూడలిగా ఉండటంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్టాప్, ఆటోస్టాండ్, హోటళ్లు తదితరాలు ఉన్నప్పటికీ పబ్లిక్ టాయిలెట్లు లేక ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిధులతో టాయిలెట్లు ఏర్పాటు చేసి, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



## భద్రాద్రి జిల్లా సర్ ఫేజ్-॥ కన్వీనర్‌గా బుడగం రవికుమార్

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్ ఫేజ్-॥ కన్వీనర్‌గా బీజేపీ నాయకుడు బుడగం రవికుమార్‌ను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర సర్ కన్వీనర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో రవికుమార్ అనుభవం, నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో సర్ ఫేజ్-॥ కార్యక్రమాలను పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం సూచించింది.

## ఏజెన్సీలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాల

**శ్రీచైతన్యపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



ఐదో షెడ్యూల్ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో వర్క్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్నట్లు విద్యాశాఖ తనిఖీల్లో గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆర్‌టీఈ చట్టం ప్రకారం 25 శాతం ఉచిత విద్య కల్పించాల్సి ఉన్నా పాఠశాల యాజమాన్యం అందుకు నిరాకరిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బానోత్ శ్రీనివాస్ నాయక్, జాటోత్ విజయ్‌కుమార్ నాయక్, నాగరాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయంను సందర్శించిన జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ జానకిదేవి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 28(ప్రభాతవార్త):

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంను జెండర్ ఈక్విటీ భద్రాద్రి జిల్లా కో ఆర్డినేటర్ జానకిదేవి. సోమవారం సందర్శించారు. విద్యాలయంలోని తరగతుల నిర్వాహణ. వసతిగృహం. వంటశాల. విద్యాలయ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. కాంట్రాక్టు టీచర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి. జానకి దేవి మాట్లాడుతూ బాలికల విద్య. ఆరోగ్యం. భద్రత సంక్షేమంకు సమన్వయంతో బాధ్యతగా ఉండాలన్నారు. కస్తూర్బా సిబ్బంది విద్యార్థినిల పట్ల సమానత్వపు భావంతో మెలగాలని. విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రత్యేక అధికారులు స్వప్న, రజని, పలువురు ఉపాధ్యాయినీలు, కస్తూర్బా సిబ్బంది తదితరులు ఉన్నారు.



## హోటల్ నుంచి వెలువడుతున్న కాలుష్య పొగతో స్థానికులకు ఇబ్బందులు

పాల్వంచ, సెప్టెంబర్ 28,ప్రభాత వార్త:



పట్టణంలోని ఒ హోటల్‌లో కట్టెల పొయ్యిని ఉపయోగించడం వల్ల వెలువడుతున్న దట్టమైన కాలుష్య పొగ స్థానికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.హోటల్ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు పొగ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చిన్నారులు, వృద్ధులు,శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి మరింత ఇబ్బంది కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం వేళల్లో పొగ అధికంగా వ్యాపించి ఇళ్లలోకి చేరుతుండటంతో కిటికీలు,తలుపులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు.పర్యావరణానికి హాని కలిగించే విధంగా కాలుష్య పొగ వెదజల్లకుండా హోటల్ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఈ విషయంపై సంబంధిత మున్సిపల్,కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు స్పందించి పరిశీలన నిర్వహించి,కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.సమస్య పరిష్కారంలో ఆలస్యం చేయకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రజావాణి లక్ష్యం గొప్పదే.. ప్రజల స్పందన ఏదీ?

**అవగాహన లోపమా? లేక వ్యవస్థ వైఫల్యమా?**

**ములకలపల్లి ప్రజావాణిలో దరఖాస్తులు రెండే..!**

ములకలపల్లి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ములకలపల్లి మండలంలో స్పందన అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. ప్రజావాణి ప్రారంభమై ఆరు వారాలు గడిచినా సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే రావడం చర్చనీయాంశంగా మారింది.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించారు. మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజావాణికి తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడానికి కారణాలపై అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కల్పించారా? ప్రజావాణి కార్యక్రమంపై గ్రామపంచాయతీల్లో విస్తృత ప్రచారం జరుగుతోందా? పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమస్యలు ఉన్నప్పటికీ ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేస్తే పరిష్కారం లభిస్తుందనే నమ్మకం లేక ప్రజలు వెనుకంజ వేస్తున్నారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రజావాణి లక్ష్యం నెరవేరాలంటే గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి సకాలంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. లేదంటే ప్రజావాణి కేవలం దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






## పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లకు సీఐ అభినందనలు

ముదిగొండ ప్రభాత వార్త



ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్ల కిషోర్, ఆలు నాయక్ పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ పదోన్నతితో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదోన్నతి పొందిన కిషోర్, ఆలు నాయక్‌లు సీఐ మురళికి కృతజ్ఞతలు తెలిపారు

## నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ ర్యాలీ




బోనకల్, ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ పి హెచ్ సి ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లింగమనేని నళిని శ్రీ ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ రాం ప్రసాద్‌లు విద్యార్థులను ఉద్దేశిస్తూ డ్రగ్స్ సేవనం వల్ల ఆరోగ్యపరంగా ఎదుర్కొనే సమస్యలను, చదువుకు, ఉద్యోగం, కుటుంబ జీవితం దెబ్బతినే అవకాశం ఉంటుంది అని తెలిపారు. డ్రగ్స్ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని,డ్రగ్స్ కు దూరంగా ఉండటం యువత భవిష్యత్తుకు ఎంతో ముఖ్యం అని , యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, సమాజంలోని వ్యక్తులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్లను 14416 గురించి 1933 మరియు1908 గురించి అవగాహన కల్పించి , అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాల గురించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా నిర్వహించి డ్రగ్స్ వద్దు జీవితం వద్దు , డ్రగ్స్ ను దూరం పెట్టండి కలలను దగ్గర చేసుకోండి, యువత




మేలుకుంటే దేశం వెలుగుతుంది, డ్రగ్స్ రహిత సమాజమే ఆరోగ్యకరమైన సమాజం. స్లోగన్స్ ద్వారా విద్యార్థులు ఉత్సాహంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు కళాశాల నోడల్ ఆఫీసర్ గుండ. ప్రియ కుమార్ రెడ్డి,అధ్యాపకులు జొనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, మురళి కృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రరీన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ, ఏ ఎన్ ఎం జి.సరస్వతి, ఆశా వర్కర్లు మరీదు. లీల , గంగుల. విజయ, గద్దె. తులసి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన

.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 28.



వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన కార్యక్రమంను ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్డీఓ రవి హాజరయ్యారు. పినపాక,మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం మండలాల ఎంపిడి ఓలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు,వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వంద రోజుల పనుల ప్రణాళిక, అమలు విధానంపై వీబీజీ రామ్జీ వివరించారు. గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## డాగ్ కెన్నెల్, బీడీ టీమ్‌కు ప్రత్యేక సదుపాయాలు

### పోలీస్ హెడ్క్వార్టర్స్ అభివృద్ధి పనులపై ఎస్పీ రోహిత్ రాజు దృష్టి

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో మౌలిక సదుపాయాల



కల్పనతో పాటు అభివృద్ధి, మరమ్మతు పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ హెడ్క్వార్టర్స్‌ను సందర్శించిన ఆయన వివిధ పనుల పురోగతిని పరిశీలించారు. హెడ్క్వార్టర్స్‌లో డాగ్ కెన్నెల్, బీడీ టీమ్‌ల ఏర్పాటుకు అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు విధుల్లో కీలకంగా పనిచేసే డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్‌లకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా హెడ్క్వార్టర్స్‌లో అవసరమైన ఇతర మరమ్మతులు, మౌలిక వసతుల పనులను కూడా ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట ఆర్ఐ ఎంటీఓ సుధాకర్, ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా దివంగత నేత యసా కొండలరావు వర్ధంతి వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:

నిరుపేదల సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా, తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటం చేసిన సిపిఎం పార్టీకి చెందిన దివంగత నేత యాసా కొండలరావు వర్ధంతి వేడుకలు సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివంగత నేత యాసా కొండలరావు స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూమి లేని నిరుపేదలకు అనేక పోరాటాలు చేసి సాగు భూములు పంచిన చరిత్ర దివంగత నేత కొండలరావుకు ఉందని అన్నారు. అంతేగాక ఆదివాసీలు, గిరిజనులకు అండగా ఆయన అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజా నాయకుడు కొండలరావు స్ఫూర్తితో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊడల వెంకటేశ్వర్లు, గార్లపాటి వెంకటి, మాలోతు రాములు, రెడ్డిబోయిన గోవిందు, గడిదేసి కనకరత్నం, వల్లమల చందర్ రావు, బోడ అభిమిత్ర, జల్లిక రాధాకృష్ణ, ఇల్లంగి సీతారాములు, బానోతు సామ్య, బద్రు, పెరుమాళ్ళ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 28



:అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోర్సా వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఆయనకు పదోన్నతి కల్పించారు.పోలీస్ శాఖలో విధి నిర్వహణలో భాగంగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్న కోర్సా వెంకటేశ్వర్లుకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించడంతో అశ్వాపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిలో ఆనందం వ్యక్తమైంది. పదోన్నతి అనంతరం ఆయనకు పోలీస్ అధికారులు,సహచర సిబ్బంది అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా పదోన్నతి పొందిన కోర్సా వెంకటేశ్వర్లును అశ్వాపురం సీఐ సీహెచ్ ఎల్లయ్య,ఎస్సై రాజేష్,ఏఎస్సైలు రామచంద్రారెడ్డి, సూర్యారావుతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు. హెడ్ కానిస్టేబుల్‌గా కొత్త బాధ్యతలు స్వీకరించిన కోర్సా వెంకటేశ్వర్లు పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు పాత్ర పోషించాలని అధికారులు ఆకాంక్షించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉన్నతాధికారుల సూచనలను పాటించాలని ఈ సందర్భంగా సూచించారు.పదోన్నతి తనకు మరింత బాధ్యతను పెంచిందని కోర్సా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా పోలీస్ శాఖకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## వినాయక కమిటీలకు సిఐ అభినందనలు.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 28.



మండల పరిధిలోని నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు,విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ముగియడంపై సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ హర్షం వ్యక్తం చేశారు.వినాయక మండప కమిటీ సభ్యులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని సిఐ అన్నారు . శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు సహకరించిన అన్ని వినాయక మండప కమిటీలు, నిర్వాహకులు, యువకులు,స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు పోలీసు సిబ్బంది,పంచాయతీ సిబ్బంది,విద్యుత్ శాఖ అధికారులు,ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్లే కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని సిఐ తెలిపారు.భవిష్యత్తులో సైతం ప్రజలు ఇదే విధంగా పోలీసు శాఖకు సహకరించి పట్టణంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

## జాషువా జయంతి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నవయుగ కవిచక్రవర్తి, పద్మభూషణ్ గ్రహీత గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. వాల్య మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, మానవతా విలువల పెంపునకు జాషువా రచనలు ఎంతగానో దోహదపడ్డాయని, ఆయన సాహిత్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎస్. రమేష్ బాబు, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పి. భాస్కర్ రావు, డా. అశోక్, శివ కుమార్, డా. సాంబమూర్తి, నాగిరెడ్డి, బి. సతీష్, కె. శిరీష, ఎస్. సువర్ణ, నవీన్ కుమార్, రఘుపతి, స్నేహ, సుజాత, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహ న



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:

మణుగూరు ఎంజేపీటీబీసీ బాలుర హాస్టల్‌లో నషా ముక్త్ యువ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఉమాదేవి మాట్లాడుతూ.. నేటి పిల్లలే రేపటి పౌరులని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్, పొగాకు, మద్యం వంటి మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు నాశనమవుతాయని వివరించారు. మత్తుకు దూరంగా ఆరోగ్యానికి చేరువగాఉంటూ ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ వో వీరస్వామి, సత్తెమ్మ, పరంగిణీ,రామ్ ప్రసాద్, సమ్మక్క, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:

స్వేచ్ఛ, సార్వభౌమత్వం కోసం పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు చేసే పోరాటాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత ప్రజలు మద్దతుగా నిలవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన సోమవారం భగత్ సింగ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా మణుగూరులో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాద, వలసవాద ఆధిపత్యంపై భగత్ సింగ్ చూపిన పోరాట పటిమ నేటికీ ఆదర్శమని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలకు లొంగిపోయి రష్యా ఆయిల్ కొనుగోలుపై వెనకడుగు వేయడం, రైతు వ్యతిరేక ఒప్పందాలు చేసుకోవడం దారుణమన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ నరమేధాన్ని, ఇరాన్‌పై దురాక్రమణను భారత ప్రభుత్వం ఖండించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పి. సంజీవరెడ్డి, ఆర్. ప్రసాద్, చంద్రశేఖర్, యోహాన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ సెలక్షన్స్‌లో సత్తా

### రాష్ట్రస్థాయి పోటీలకు 18 మంది ఎంపిక

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సి.ఆర్. క్లబ్ బాక్సింగ్ హాల్‌లో నిర్వహించిన బాక్సింగ్ సెలక్షన్స్‌లో సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్14 బాలుర, అండర్17 బాలుర, బాలికల విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 18 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బౌసింగ్, కోచ్ ఆర్. శ్రీనివాస్, బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మట్టపర్తి రమేష్ తదితరులు అభినందించారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రపంచ ప్రజల పోరాటాలకు అండగా నిలవాలి

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతావార్త:**

పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు స్వేచ్ఛ, సార్వభౌమత్వం కోసం సాగిస్తున్న పోరాటాలకు భారత ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో మద్దతుగా నిలవాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 119వ జయంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున ఇల్లందులో పీడీఎస్‌యూ, పీవైఎల్, పీఓడబ్ల్యూ, టీయూసీఐ, ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో కాగడాలతో ప్రభాతబేరి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ర్యాలీ జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా బుగ్గవాగు సెంటర్‌లోని భగత్




సింగ్ విగ్రహం వరకు సాగింది. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భగత్ సింగ్ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తితో నేటి ప్రజలు ఆధిపత్యం, ఆక్రమణ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి వాణిజ్య, అంతర్జాతీయ



విధానాల్లో నిర్ణయాలు తీసుకుంటోందని వారు విమర్శించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయిని రాజు, కాంపాటి పృథ్వీ, షేక్ యాకూబ్ షావలి, ఆర్.బోసు, యదళ్లపల్లి సావిత్రి, బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం

## 6,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరణ

**పాల్వంచ, సెప్టెంబర్ 28,ప్రభాత వార్త:**

వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్ పందిరి వద్ద శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, వర్తక సంఘం కన్వీనర్ శ్రీ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ,శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలు భక్తుల సహకారం,దాతల సేవాభావం,కమిటీ సభ్యుల అహర్నిశల కృషితో విజయవంతంగా జరిగాయని తెలిపారు.నవరాత్రి ఉత్సవాలకు రూ.3,000కు పైగా విరాళంగా అందించిన వారికి స్వర్ణ లక్ష్మీ జ్యువెలరీ అధినేత ఆడెపు



నాగరాజు–భువన దంపతుల సహకారంతో ఐదు బంగారు నాణేల బహుమతి డ్రా నిర్వహించినట్లు తెలిపారు.ఈ డ్రాలో జ్యోతి స్వీట్స్,ఆరెంజ్ మెడికల్స్, అపోలో మెడికల్స్,శ్రీ వెంకటేశ్వర క్రాకర్స్, శ్రీ సీతారామ ఆటోమొబైల్స్ విజేతలుగా నిలిచినట్లు చలవాది ప్రకాష్ తెలిపారు.అలాగే తొమ్మిది రోజుల నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమించిన చలవాది ప్రకాష్–రాజ్యలక్ష్మి దంపతులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.ముఖ్యంగా ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్,కోశాధికారి బచ్చు శ్రీనివాస్,కంటాల రిత్విక్,మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, అలాగే ఉత్సవాల నిర్వహణలో విశేష సహకారం అందించిన మార్వాడి మిత్రమండలి సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పెండ్యాల కృష్ణ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు,వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్,దోగిపర్తి సతీష్,రాయపూడి ప్రదీప్,కొప్పర్తి వీరబాబు, శ్రీనివాస్,పెండ్యాల సతీష్,మనోజ్ కుమార్, పూనాం ప్రవీణ్,ఉప్పల తదితరులు పాల్గొన్నారు.శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి భక్తుడికి,దాతలకు, వ్యాపారవేత్తలకు, మహిళా సేవాదళ్ సభ్యులకు,మార్వాడి మిత్రమండలి సభ్యులకు,ఉత్సవ కమిటీ సభ్యులందరికీ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చివరగా,శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ




# నాగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

అఖిలభారత యాదవ మహాసభ ఇల్లందు మండల అధ్యక్షుడు పుట్టా ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పగడాల నాగరాజు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణులు, బాలింతలు, రోగులు, వికలాంగులు, వితంతువులకు పాలు, పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్టా ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ పగడాల నాగరాజు యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శ్రీకృష్ణ పరమాత్మను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లక్క ఉపేందర్, ధనుష్ డెకరేషన్, కుంజా సతీష్ కుమార్, మర్రి సురేష్, ధర్మల రాజేందర్, షేక్ రషీద్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి ఇల్లందులో న్యాయవాదుల నిరస న



**ఇల్లందు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

రాజ్యాంగ, చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడుతూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లందులో న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎల్‌యూ ఇల్లందు కోర్టు కమిటీ అధ్యక్షుడు సుడిగాలి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండేలా పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు ఏఐఎల్‌యూ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలుడిని అన్నం సేవా ఫౌండేషన్ అప్పగించిన ఎస్సై...



**చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 28**

మండల పరిధిలో నా గులవంచ గ్రామంలో కొన్ని రోజులుగా రోడ్డు పై మతిస్థిమితం లేక తిరుగుతున్న బాలుడు విషయాన్ని స్థానికులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ జి. నరేష్ ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకులకు సమాచారం అందించారు....అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావుకు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సమక్షంలో శ్రీ నరేష్ బాలుడిని అప్పగించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా మంగయ్య, సిరిసాని రమణ ప్రసాద్, గ్రామస్తులు వంకాయలపాటి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సుధాకర్, పరిటాల శ్రీను, మంకెన మధు, బైరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వేరో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్యామ్

**.. చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 28,**



..స్వేరో జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన సోమపొంగు శ్యామ్ సుందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది శ్యామ్ సుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తూ, బహుజన విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. జిల్లాలో స్వేరో సంస్థను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని నూతన శ్యామ్ సుందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు

# భూములు కోల్పోయిన రైతులకు రూ.25 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు కాలువ కింద భూములు కోల్పోయి న రైతులకు నష్టపరిహారం గా రూ.25 లక్షలు ఇవ్వాల ని తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ కోరారు.కామేపల్లి రెవిన్యూ లో తాళ్లగూడెం గ్రామంలో గతంలో భూమి సర్వే నిర్వహించి అవార్డు చేయలేదని, మద్దులపల్లి రెవిన్యూ లో సర్వే నిర్వహించి అవార్డు జరగలేదని సోమవారం తెలిపారు.ఈ రెండు రెవిన్యూ గ్రామాలకు సంబంధించి తక్షణమే ఇప్పుడున్న భూమి వ్యాల్యూయేషన్ ప్రకారం నష్టపరిహారం 25 లక్షల రూపాయలు ఇవ్వాలని దుగ్గి కృష్ణ కోరారు.

# ఎంపీఓ సర్పంచుల మధ్య వివాదం పరిష్కారం

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)**

గత కొన్ని రోజులుగా దుమ్ముగూడెం ఎంపీఓ మండల సర్పంచుల మధ్య వివాదం నెలకొని ఉంది వివాదాన్ని పరిష్కరించాలంటూ ఎంపీడీవో కు పలువురు సర్పంచులు తమ బాధను వెలిబుచ్చారు దీంతో ఎంపీడీవో సమక్షంలో సోమవారం ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరింది మండల అభివృద్ధికి కలిసి పనిచేయాలని ఎంపీఓ సర్పంచులు ఒక అంగీకారానికి వచ్చారు గతాన్ని మర్చిపోయి కలిసి పని చేయాలంటూ ఎంపీఓ సర్పంచులకు విజ్ఞప్తి చేశారు దీంతో వారిద్దరి మధ్య నెలకొని ఉన్న వివాదానికి తెరపడింది

# రూ.84 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**

గ్రామ పంచాయతీల అభివృద్దే ధ్యేయంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి సుమారు రూ. 84 లక్షల వ్యయంతో చేపట్టిన వలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా మొండివర్రె గ్రామంలో నిర్వహించిన 'హలో శుభోదయం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగ్గారంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి, రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య



భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.12 లక్షలతో పూర్తి చేసిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. కొడిసెలగూడెం: రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తెచ్చారు. తాటిసుబ్బన్నగూడెంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి రూ.20 లక్షల అంచనా వ్యయంతో పట్వారిగూడెంలో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మందలపల్లి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అశ్వారావుపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విశేషంగా రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జీవితంలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ హోదాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## టిఎస్టిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**



అశ్వారావుపేట మండల టిఎస్టిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక హైస్కూల్లో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్, రత్నాకర్లు పాల్గొని మాట్లాడుతూ ఎస్జీటి ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం పని ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భాషా పండితులకు అప్ గ్రేడేషన్ చేయాలని, ఆశ్రమ జీపీఎస్ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టిఎస్టిటిఎఫ్ అశ్వారావుపేట నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా లకావత్ జేత్య, మండల అధ్యక్షులుగా జరుపల జగ్గయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా మాలోత్ వెంకన్న బాబు, కోశాధికారిగా: భూక్య నరసింహ, ఉపాధ్యక్షులుగా కున్సోత్ గంగాధర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్గా తేజావత్ బాలు నాయక్లు ఎన్నిక కాబడ్డారు.

## ఆయిల్ఫెడ్ భూముల కోసం రైతుల ధర్నా

**దమ్మపేట, అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**




ఆయిల్ ఫెడ్ కు కేటాయించిన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రకు ఇటీవల ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది అని, ఆ భూములను ఆయిల్ ఫెడ్ కే కేటాయించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. ఆర్ టీసి క్రాస్ రోడ్డు లో ఆయిల్ ఫెడ్ భూములను భూకబ్జ దారులకు అప్పగించరాదని కోరతూ సోమవారం హైదారాబాద్ బస్ భవనం ఎదుట ఉన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష రైతుసంఘాల ఆధ్వర్యంలో శ్రావణ కుమార్, మాజీ చైర్మన్ కంచెర్ల రామకృష్ణ రెడ్డి, తీగల సాగర్, మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య మీడియా సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా ను ఉద్దేశించి సాగర్ మాట్లాడుతూ పామ్ ఆయిల్ రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటాలకు తలొగ్గి ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన జీఓను తాత్కాలికంగా నిలిపివేసినట్టు ప్రకటించింది కానీ తిరిగి ప్రైవేటు వ్యక్తులకే ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న దాదాపు 16 వేల గజాల భూమిపై ఇంకా ప్రైవేటీకరణ కుట్ర జరుగుతుందన్నారు. అట్టి జీవో ను పూర్తిగా రద్దు చేసి ఆయిల్ ఫెడ్ జీఓ ఇచ్చేవరకు పామ్ ఆయిల్ రైతులు పోరాడవలసి ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంగారెడ్డి, శోభన్, చలికాని సూరిబాబు, కారం శ్రీరాములు, దొడ్డ లక్ష్మీ నారాయణ, రాము, మొరంపూడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ నాగేశ్వరరావు మృతి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**



అశ్వారావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపీ వైద్యుడు వీరపనేని నాగేశ్వరరావు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అశ్వారావుపేట పరిసర ప్రాంత ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తూ నాగేశ్వరరావు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వైద్య రంగంలో కలికితురాయిగా, మంచి హస్తవాసి కలిగిన వైద్యుడిగా స్థానిక ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారు. నాగేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న పలువురు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

## అవాస్తవ ప్రచారాలను ఖండిస్తున్నాం

### - పాదెం వీరయ్య పై నిరాధార కథనాలు సరికాదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శీరపు అప్పలరెడ్డి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)**



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై కొన్ని పత్రికలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న కొన్ని నిరాధార వాస్తవాలకు విరుద్ధమైన కథనాలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శీరపు అప్పలరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు పొదెం వీరయ్య నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్న సీనియర్ నాయకుడని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు గాంధీ కుటుంబ రాజకీయ భావజాలానికి కట్టుబడి పనిచేస్తున్నారని ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా ఆరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ములుగు నియోజకవర్గం నుంచి రెండుసార్లు భద్రాచలం నియోజకవర్గం నుంచి 2018లో ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజలకు సేవలు అందించారని ఆయన అన్నారు 20182023 మధ్యలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలిచి పార్టీని కాపాడిన వ్యక్తి పొదెం వీరయ్య అని అలాంటి వ్యక్తిపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని తీవ్రంగా కండిస్తున్నట్లు తెలిపారు పొదెం వీరయ్య రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పక్కనపెట్టి ఊహాగానాలు మరియు నిర్ధారణ లేని అంశాల ఆధారంగా కథనాలు ప్రచురించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు

## ఏకలవ్య విద్యార్థులకు రాష్ట్ర స్థాయి గ్రీన్ ఇండియా కళారత్న అవార్డులు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)**



మహారాష్ట్రలోని పుణెకు చెందిన నేషనల్ అకాడమీ ఫర్ ఆర్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖీగ్రీన్ ఇండియా మిషన్ ఆర్ట్ కాంపిటీషన్ 2026ఖీ లో దుమ్ముగూడెం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఐదు ఖీగ్రీన్ ఇండియా కళారత్నఖీ తొంబై ఎనిమిది రికగ్నైజేషన్ అవార్డులను కైవసం చేసుకున్నారు పాఠశాలకు చెందిన కుర్సం రిషిత (6వ తరగతి) సోందే శర్మిల (7వ తరగతి) కారం పూజాశ్రీ (8వ తరగతి) కోడి గౌతమ్ (8వ తరగతి) నూపా అరుణ్ కార్తీక్ (10వ తరగతి) ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపికయ్యారు రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు సాధించిన ఈ ఘనవిజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులను ఇంతటి ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన పాఠశాల కళోపాధ్యాయులు ఎన్. విజయ్ అలాగే ప్రతిభ చాటిన విద్యార్థులను ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ విజేంద్ర సింగ్ ప్రత్యేకంగా అభినందించారు గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇలాంటి అవార్డులు సాధించడం పాఠశాలకే కాక ఈ ప్రాంతానికే ఎంతో గర్వకారణమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు విద్యార్థులు పలు అవార్డులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ముష్టిబండ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహణ

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :**



ముష్టిబండ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్హెచ్పీ హర్షిత జోషి, హెల్త్ అసిస్టెంట్ మాధవి, ఆశా వర్కర్ విమల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, దుష్పరిణామాలను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

## చిన్న అరుణాచల క్షేత్రంలో లడ్డు వేలం పాట 20,500 రూపాయలు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 28)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయంలో గణపతి లడ్డు 20,500 రూపాయలకు ఒక భక్తుడు పాడి లడ్డూను దక్కించుకున్నాడు భద్రాచలంకు చెందిన కళ్యాణ్ అనే భక్తుడు ప్రతి సంవత్సరం తాపేశ్వరం నుంచి లడ్డు తీసుకువచ్చి స్వామి వారికి ఇచ్చి ఎంత అయిన హెచ్చు పాటపాడి స్వామివారి లడ్డూను దక్కించుకుంటున్నట్లు శివనాగస్వామి తెలిపారు కళ్యాణ్ ఇచ్చిన పాట అమౌంట్ అన్న ప్రసాద సత్రం నిర్మాణానికి ఉపయోగించడం సంతోషకరమని శివనాగస్వామి తెలిపారు.

# భారత యువతకు ఆదర్శం భగత్ సింగ్

**కారేపల్లి: సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నేటి యువతీ యువకులకు నిత్యం ఆదర్శం భగత్ సింగ్ అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆదేర్ల వినయ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 28 భగత్ సింగ్ 119 వ జయంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువతీ యువకులు ఎదుర్కొంటున్న విద్యా వైద్యం నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం చూపలేకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యా వైద్యం పిరమైపోయాయని చదువుకునే స్థితి నుంచి చదువు కొనే స్థితికి, వైద్యం వ్యాపారమయం అయిపోయిందని విమర్శించారు. చదువుకున్న



ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ లకు ప్రభుత్వ సంస్థలను ప్రజాధనాన్ని సంపదను అప్పనంగా కట్టబెడుతూ ఆశ్రిత పక్షపాత పెట్టుబడి దారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని అన్నారు ఈ కారణంగానే అంబానీ ఆదానీల ఆస్తులు వందల శాతం పెరిగాయని పేదల బతుకులు నిత్యవసర సరుకుల ధరల పెంపు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు పెరిగిన ధరల కనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చిన ఉద్యోగ సంఖ్యను పూర్తి చేయకుండా బజ్జీలు పకోడీలు వేసుకోవడమే ఉద్యోగ అవకాశము అన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చదివిన ప్రతి ఒక్కరికి చదువును బట్టి ఉపాధి అవకాశాలు కల్పించని కారణంగా 45 శాతం గరిష్టానికి నిరుద్యోగిత రేటు పెరిగిందని పేర్కొన్నారు. విద్య వైద్యం ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించే స్థితికి వచ్చిందని నేటి యువతీ యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుములభరత్, గడ్డందిలీప్, గాదె నరేష్, తాళ్లూరిరాజా, కిన్నెరకిరణ్, వాడపల్లిఉపేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## అధ్యాపకుడు దుర్గాప్రసాద్ కు ఘన సన్మానం

**కారేపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జపాన్ ఎడ్యుకేషన్ ఎక్స్పోజర్ కు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు దుర్గా ప్రసాద్ ఎంపిక చేసి పంపారు. ఎక్స్పోజర్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు విజయ కుమారి అధ్యక్షతన సోమవారం అభినందన సభ కళాశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దుర్గాప్రసాద్ మాట్లాడుతూజపాన్ దేశంలో మన విద్యార్థులు చదువుకోవడానికి ఉద్యోగాలు తెలుసుకోవడానికి అక్కడ ఉన్న వసతుల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యార్థులు అక్కడి వలె అభివృద్ధి పథంలోకి రావాలంటే వసతుల గురించి చెప్పారు. కైజెన్, తొక్కతను, ఐకీగాయ్, కింసుగి విధానాల ద్వారా మనం జపాన్ స్థాయిని పొందగలం అని వారికి కొన్ని మెలకువలలో తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు విజయ కుమారి మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ గారు చేస్తున్న ప్రయోగాలు, పడుతున్న శ్రమను గుర్తించి ఇంటర్మీడియట్ సెక్రెటరీ మేడం జపాన్ పంపారని ఇందువల్ల వారి బాధ్యత పెరిగిందని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రధాన ఆచార్యులు, విశ్రాంత ప్రధానాచార్యులు కేవస్ రామారావు, వాసిరెడ్డి శ్రీనివాస్ఏనుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం పాల్గొన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపల్ తో కలిసి అందరూ దుర్గాప్రసాద్ ను ఘనంగా సన్మానించారు

## విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం పండ్లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఖమ్మం నగరం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప డిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి, కాత్రాల రాంబాబు, ఈ. సురేష్, కదారి సైదులు, కాత్రాల కోటయ్య, సామ నర్సి రెడ్డి, ఇమ్మడి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లను పరిశీలించిన తహసిల్దార్

**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ లను తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు సోమ వారం పరిశీలించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్ లను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఆయా బూత్ లలో ఉన్న సదు పాయాలను కూడా పరిశీలించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఏ. శైల తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభకు హాజరుకండి

### చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం

**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరప తి సంఘం కార్యాలయం లో మంగళవారం ఉద యం 11 గంటలకు మహాజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం సోమవారం తెలిపారు. సంఘ సభ్యులు , పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని ఈ మహాజన సభ సమావేశంను విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

## ముద్దులపల్లి లో ముమ్మరంగా క్లోరినేషన్



**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముద్దులపల్లి గ్రామంలో సోమవారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహిం చారు. సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా క్లోరినేషన్ నిర్వహిం చారు. రహదారులకు ఇరువైపులా, గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అదే విధంగా దోమల నివారణకు ఫాగింగ్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు స్థావరం పై పోలీసులు దాడి

### ఒకరి అరెస్టు మరి కొందరు పరార్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

చెరువుమాదారం గ్రామ శివారులో గల చెరువు మాదారం ఎత్తిపోతల పథకం దగ్గరలో కొందరు కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు సోమవారం నేలకొండపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఒక వ్యక్తిని అదుపు లోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న కోడిపుంజు, రూ. 2,500లు నగదు, ఒక మోటార్ సైకిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరి కొంత మంది అక్కడి నుంచి పరారయ్యారని పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తిని మోటార్ సైకిల్ ను, కోడిపుంజును పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. నేలకొండపల్లి ఎస్సై పి. శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారైన మరి కొందరి కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

## పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్ వెల్లడించారు. సోమవారం బోదులబండ గ్రామం నందు పౌరహక్కుల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడు తన హక్కులతో పాటు, బాధ్యతలను కూడ తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని చెప్పారు. పౌరహక్కుల యొక్క ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టేకోల నాగార్జున, ఏఎస్సై కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**కారేపల్లి, సెప్టెంబర్ 28 : ప్రభాతవార్త**



సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే వ్యాసరచన, క్విజ్, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి. ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థ రహిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఎం. సమీనా కౌర్, ఎం. స్వాతి, జి. అరుణపూర్ణ, బి. రమ, బి. వసంత్ పాల్గొన్నారు.

# చెన్నూరు సొసైటీ మహాజన సభలో ఆర్థిక నివేదిక వెల్లడి

**రైతులకు తక్కువ ఖర్చుతో బంగారం భద్రపరిచే లాకర్ల సౌకర్యం**

**కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయంలో సోమవారం మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ముఖ్య అతిథిగా హాజరై సంఘం ఆర్థిక పరిస్థితి, రైతులకు అందిస్తున్న సేవలు, ధాన్యం కొనుగోళ్లు, రుణాల వివరాలనుఆయన క్షుణ్ణంగా వెల్లడించారు. 1958 మే 1న స్థాపించబడిన చెన్నూరు సొసైటీలో ప్రస్తుతం 2,679 మంది సభ్యులు ఉండగా, 1,860 మంది సభ్యులు వ్యవసాయ రుణాలు పొందుతున్నారని. సంఘం షేర్ క్యాపిటల్ రూ. 98.62 లక్షలు కాగా, వ్యవసాయ రుణాల బకాయిలు రూ. 10.32 కోట్లుగా ఉన్నాయన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంఘం ఆదాయం



రూ. 54.14 లక్షలుగా నమోదైందన్నారు. గత ఆరు సంవత్సరాల కాలంలో 449 మంది సభ్యులకు కొత్తగా రుణాలు మంజూరు చేయగా, మొత్తం రూ. 3.88 కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 15 మంది సభ్యులు ద్విచక్ర వాహన రుణాలు పొందగా, వాటికి సంబంధించి అసలు, వడ్డీ కలిపి రూ. 11.41 లక్షల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. అట్టి బకాయిలను తప్పకుండా వసూలు చేసి సొసైటీ అభివృద్ధి పనులకు ఉపయోగించాలని పాలెపు కోరారు. అందులో బాగంగా 2025-26 ఆడిట్ నివేదిక ప్రకారం సంఘం 'బి' గ్రేడ్‌లో కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సొసైటీలో రైతుల కోసం అందుబాటులో ఉన్న బీరువా లాకర్లను అధ్యక్షులు పాలెపు రామారావు, రైతులు పరిశీలించారు. రైతులు తమ బంగారు ఆభరణాలను భద్రపరుచుకునేందుకు తక్కువ ఖర్చుతో లాకర్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, సూచించారు. రైతులకు అవసరమైన సహకార సేవలను అందించేందుకు సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, మాదల వెంకటేశ్వరరావు, డిసిఓ కార్యాలయ పర్సనల్ ఇంచార్జ్ జగదీష్ కుమార్, డిసిసిబి సూపర్వైజర్ వేల్పుల ప్రవీణ్, సంఘ సెక్రటరీ మెరుగు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు దేవరపల్లి భాస్కరరావు, కోలా చిన్న వెంకటేశ్వర్లు, పాలెపు రామారావు, కాటమనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, కొంగల నాగేంద్రమ్మ, బండి శ్రీనివాసరావు, మొగిలి రాములు, గ్రామ పెద్దలు చెరుకూరి శంకర్రావు, కొడిశాల సర్వేశ్వరరావు, శీలం రామిరెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కల్లూరులో ప్రజావాణి కార్యక్రమం

**కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**




కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు, వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిశీలించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, షూస్, బెల్ట్స్ అందజేత

**పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు సర్పంచ్ గాయం రమేష్ సోమవారం స్కూల్ యూనిఫామ్‌లు, షూస్, బెల్ట్స్ ను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందిస్తూ వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం స్నాక్స్ ను కూడా అందిస్తోందని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న ఈ సౌకర్యాల పట్ల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ గాయం రమేష్‌తో పాటు నాయకులు, అధికారులు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న సేవలు, విద్యా కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, పంచాయతీ కార్యదర్శి టి. నాగేంద్ర బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవిత, ఉపాధ్యాయులు టి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాథోని లిఫ్ట్ కు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పెనుబల్లి మండల కేంద్రంలోని రాథోని లిఫ్ట్ కు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో లిఫ్ట్ ఆయకట్టు పరిధిలో ఉన్న గంగదేవిపాడు, ఎడ్లబంజర, పెనుబల్లి, రామచంద్ర రావు బంజర, బయ్యనగూడెం, వీఎం బంజర సర్పంచ్ లు సహకరించి గ్రావెల్ తోలడానికి ట్రాక్టర్లను పంపించారు. రాథోని ఆయకట్టులో ఉన్న రైతులు ట్రాక్టర్లను పంపించి రైతు ఐక్యమత్యానికి నిదర్శనంగా నిలిచి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కనగాల సాంబశివరావు అభినందనలు తెలియజేశారు. కనగాల సాంబశివరావు, రాథోని లిఫ్ట్ కమిటీ సభ్యులు, పొన్నగంటి వాణి పతిరావు, అన్నపరెడ్డి శ్రీనివాస్, జిల్లెళ్ళ శ్రీనివాస్, ట్రాక్టర్ డ్రైవర్లు జేసిపి ఆపరేటర్లు, గంగదేవిపాడు రైతులు, లిఫ్ట్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో నాణ్యమైన వసతులు కల్పించాలి

**కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి: సీఎస్ సంజయ్ జాజు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, పారిశుధ్యం, మౌలిక వసతులు కల్పించడంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్లు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆహారం, పారిశుధ్యం, హాజరు, మౌలిక వసతులను పర్యవేక్షి ంచాలని సూచించారు. ఆహార విషబాధ, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు వెచ్చని నీరు, దుప్పట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థలకు సంబంధించిన వివరాలు, సమస్యలు, పరిష్కార చర్యలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ఆహారం, పారిశుధ్యం, మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఈఓ వాసంతి, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రాలలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని యజ్ఞ నారాయణపురం పంచాయతీ పరిధి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా పోషకాహార మాసోత్స వాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడి కి క్రమం తప్పకుండా రావాలని బాల్యవివాహాలు గ్రామంలో ఉండకూడదని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపసర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మీ ్మ భోజనము ప్రతి ఒక్క పేద బిడ్డకు అందాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు .అదే విధంగా అంగన్వాడీలు ద్వారా అందించే పౌష్టికాహారం లబ్ధిదారులకు చేరువయ్యేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సామూహిక సీమంతాల వేడుకలు జరిపి రక్తహీనత నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష ్యం ఒక్కటేనని అందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని. ప్రీస్కూల్ కు చిన్నారులను పంపాలని. నాణ్యమైన విద్య అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు కరుణ, నిర్మల, జ్యోతి, ఆశ, ఆయాలు, తల్లులు, పిల్లలు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.



## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ ని కలిసిన సుద్దవాగుతండా గ్రామస్తులు.

తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 28



తిరుమలాయపాలెం మండలం లోని సుద్దవాగుతండా గ్రామ గిరిజనులపై ఇటీవల కాంగ్రెస్ నాయకుల కార్లపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు ఇసరగా కాంగ్రెస్ నాయకుల కార్ అద్దాలు పగిలాయ్ ఆ విషయంపై తిరుమలాయపాలెం మండల పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా వారిపై హత్యా ప్రయత్నం క్రింద కేసులు ఐనాయి కానీ ఓపక్క మేము రాళ్లు వేయలేదు మాకు సంబంధం లేదని చెపుతున్నా మాపై కేసులు పెట్టారని మాకు కాంగ్రెస్ నాయకులతో ప్రాణహాని ఉన్నదని మేముకూడా కేసు పెడితే కాంగ్రెస్ నాయకులపై ఒక్క కేసుకుడా కాలేదని గిరిజనులమైన మా పై నియోజకవర్గంలో జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తున్న సుద్దవాగు తండా గిరిజన సర్పంచ్ ఆర్మీ రవి పై కక్షయగట్టి ఇప్పటికి దాదాపు ఆరుకు పైగా అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని. అలాగే ఆయన పాలకవర్గంలోని అమాయకులను కూడా వదలకుండా మాకు పెద్దవారి అండ ఉంది, అధికారం మాచేతిలోవుంది మీరు ఆర్మీ రవి మాట వింటే ఇంకా ఎక్కువ కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని. అలాగే మొన్న జరిగిన సంఘటనా గురించి హత్యాయత్నం కేసులు పెట్టీ అసలు ఆ సంఘటనలో లేని వారిపేర్లు కూడా ఎఫ్ ఐ ఆర్ కేసు చేసి వేధిస్తున్నారని. ఇవన్నీ మండల , జిల్లా నాయకుల ప్రోద్భలంతోనే మా గిరిజనబిడ్డలపై అక్రమ కేసులు పెట్టీ వేధిస్తున్నారని వారు ఎస్టీ కమిషన్ సభ్యులకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తధనంతరం తక్షణమే స్పందించిన కమిషన్ సభ్యులు వెంటనే కూసుమంచి సి ఐ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి జరిగిన సంఘటనలన న్నింటిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని అలాగే అమాయకులైన గిరిజనులను వేధిస్తే చట్టం ఊరుకోదని, వారి పై వేధింపులు ఆపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుద్దవాగుతండా సర్పంచ్ ఆర్మీ రవి, వార్డు మెంబర్లు, తండా గిరిజన యువకులు, బాధితుల భార్యలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారి పిర్యాదుకు తక్షణమే స్పందించిన కమిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలం కేటాయించి నిర్మించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లో సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలం కేటాయించి గుడి ని నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ను ప్రజావాణిలో కలిసి లిఖిత పూర్వకంగా విన్నవించారు. అనంతరం శ్రీను మాట్లాడు తూ కామేపల్లి మండలం లో 24 గ్రామ పంచాయతీలలో 59 శివారు గ్రామాలలో అత్యధిక మెజారిటీగా గిరిజనులు ఉన్నందున గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి ని నిర్మించాలని, మండల కేంద్రంలో 103 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ఉన్నదని తెలిపారు. మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించి సంత్ సేవాలాల్ మహారాజ్ మేరా మా యాడి గుడి కట్టించే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన అందరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

నేలకొండపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. అమరవీరుడు భగత్ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలు తభగత్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం చిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగాలు నేటి సమాజానికి, యువతకు మార్గదర్శకమని చెప్పారు. భగత్ సింగ్ ఆశయాలు కేవలం చరిత్ర పుటలకే పరిమితం కాకూడదని, ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని, స్ఫూర్తిని రగిలించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు కాకమాను మల్లికార్జున్, బిజెపి మండల ఉపాధ్యక్షురాలు తుపాకుల సంజన, నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు పిట్టల సూరిబాబు, ఎస్టి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం..

కుసుమంచి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త ) :

కుసుమంచిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పీహెచ్సీలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం అయినట్లు మండల వైద్యాధికారి సాయికుమార్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య





అతిథిగా ఖమ్మం జిజీహెచ్ బ్లడ్ బ్యాంక్ సిఏఎస్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీకాంత్ హాజరై ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ బృందం పాల్గొని సహకారం అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కుసుమంచి పీహెచ్సీ సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం మరువలేనిది అన్నారు. ఈ శిబిరంలో మొత్తం 60 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన ప్రతి యూనిట్ రక్తం ముగ్గురు రోగులకు ఉపయోగపడే అవకాశం ఉందని, దీనివల్ల ప్రాణాలను రక్షించడంలో అవసరమైన రోగులకు సహాయం చేయడంలో స్వచ్ఛంద రక్తదానం ఎంతో విలువైన పాత్ర పోషిస్తుందన్నారు. రక్తదాతల అమూల్యమైన సహకారానికి కృతజ్ఞతగా వారందరినీ సత్కరించి, రక్తదాన ధృవీకరణ పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమాజంలోని వివిధ వర్గాల నుండి విశేష స్పందన లభించింది. పలు గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, కుసుమంచి వైద్యాధికారి, కేజీబీవీ ప్రిన్సిపాల్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. సమాజంలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడానికి రక్తం అవసరమైన రోగులను ఆదుకోవడానికి భవిష్యత్తులో కూడా ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాలను కొనసాగిస్తామని కుసుమంచి పీహెచ్సీ తరఫున వైద్యాధికారి తెలిపారు.

## పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్ వెల్లడించారు. సోమవారం బోదులబండ గ్రామం నందు పౌరహక్కుల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడు తన హక్కులతో పాటు, బాధ్యతలను కూడ తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని చెప్పారు. పౌరహక్కుల యెక్క ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టేకోల నాగార్జున, ఏఎస్సై కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఆలీ తదితరులు పాల్గొన్నారు.




## బుద్దారం రాయగూడెం గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

## గండ్లు పూడ్చి..రోడ్డు సౌకర్యం కల్పించాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని వరదకు రోడ్డుకు గండి పడింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. దెబ్బతిన్న రహదారులను కాంగ్రెస్ నాయకులు ఇరగదిండ్ల నాగరాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇరగదిండ్ల నాగరాజు మాట్లాడుతూ బుద్దారంరాయగూడెం గ్రామాల మధ్య రహదారి వరదకు కొట్టుకపోయిందన్నారు. దీని వలన కట్టుకాచారం, రాయగూడెం, కొంగర, అప్పలనరసింహాపురం గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు నిలిచిపోయాన్నారు. బుద్దారం, రాజారాంపేట గ్రామాలకు చెందిన వారు జగ్గయ్యపేట రవాణాకు ఆటంకం కలుగుతుందన్నారు. అదే విధంగా వంతెన నిర్మాణం పూర్తైయినప్పటికీ అసౌకర్యంగా ఉండటం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బుద్దారం వాగు గండి పడ్డ ప్రదేశంకు మరమ్మతులు చేపట్టి రాకపోకలు సాగించేలా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, లేదా ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ పీసీ పిలుపు మేరకు ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ నిరసన ధర్నా కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి పాల్గొన్నారు. ఈ నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, చెన్నారం మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, ఎడవల్లి నాగరాజు, రాజేశ్వరపురం మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, మల్లికార్జున్, ఎడవల్లి సైదులు, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఇరగదిండ్ల నాగరాజు తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కానిస్టేబుల్ కిషోర్‌కు పదోన్నతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



అజయ్ తండాకు చెందిన కానిస్టేబుల్ తేజా కిషోర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులు మీదుగా పదోన్నతి పత్రం పొందారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో కానిస్టే బుల్‌గా విధులు నిర్వహి స్తున్న తేజావత్ కిషోర్ తన వృత్తిలో నిబద్ధతతో మంచి పేరు తెచ్చుకున్నారు. తాజాగా ఆయనకు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ లభించింది. దీంతో అజయ్ తండా వాసులు, పరిసర గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బందిపదోన్నతి పొందిన కిషోర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# టాస్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు**

**జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**537 మంది పదో తరగతి, 411 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు**



ఖమ్మం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో అక్టోబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..జిల్లాలో టాస్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం రెండు పరీక్షా కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షలకు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌ను, ఇంటర్మీడియట్ పరీక్షలకు జీహెచ్ఎస్ రికాబ్ బజార్ పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 537 మంది ఎస్సెస్సీ, 411 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ దుకాణాలను పరీక్షల సమయంలో మూసివేయించాలని, పరీక్షలు జరిగే సమయంలో 163 బీఎన్ఎస్‌ను అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయాల్లో పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని సూచించారు. పరీక్షలు పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం ఎలాంటి ఆలస్యం లేకుండా స్పీడ్ పోస్టు ద్వారా సంబంధిత అధికారులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ, రెవెన్యూ, సంక్షేమం, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణ పరిష్కారమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, క్లిష్టమైన వాటిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీఓ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినతుల్లో భాగంగా విద్యుత్ సదుపాయానికి ఎన్ఓసీ, కార్మిక శాఖ ఆర్థిక సహాయం, అంగన్‌వాడీ హెల్పర్ దరఖాస్తు, భూముల రీసర్వే, ఉపాధి కల్పన తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.

## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి: డీపీఓ డి. అనూష

**వికసిత్ గ్రామపంచాయతీ కార్యాచరణ ప్రణాళికలపై సర్పంచులు,కార్యదర్శులకు శిక్షణ**

పాల్వంచ,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



వికసిత్ గ్రామపంచాయతీ పనుల కార్యాచరణ ప్రణాళికల (యాక్షన్ ప్లాన్) తయారీపై జగన్నాథపురం రైతు వేదికలో పాల్వంచ,బూర్గంపాడు మండలాల సర్పంచులు,గ్రామ కార్యదర్శులు,వి.బి.జి.ఆర్.ఏ.ఎం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) డి.అనూష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులను గుర్తించి వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వెనుకబడిన కుటుంబాలను గుర్తించి వారి జీవనోపాధి మెరుగుపడేలా అభివృద్ధి పనులను ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. అలాగే,ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు భూగర్భంలో ఇంకే విధంగా చెక్‌డ్యాంలు,ఇంకుడు గుంతలు,వర్షపు నీటి సంరక్షణ పనులను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలో పొందుపరచాలని వివరించారు. ఈ శిక్షణలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్,ఎంపీడీవోలు రాజారావు, జమలారెడ్డి, ఎంపీవోలు శబ్నా,రామకృష్ణ, సర్పంచ్ అనిత,డీఎల్ఆర్‌సీ రాజరత్నం, ఎంఈఓ రాజు,శిక్షకులు పోరండ్ల రంగా,వెంకటేశ్వర్లు,కార్యదర్శి చెన్న కేశవులు, ఏపీవోలు రఘుపతి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా**

పాల్వంచ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్వాల తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు నెలలైనా కదలని అక్రిడిటేషన్ ఫైలు

**20 ఏళ్ల అనుభవం ఉన్నా.. గుర్తింపు కార్డు కోసం ఎదురుచూపులు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకే గుర్తింపు కార్డుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసి నాలుగు నెలలు గడిచినా ప్రక్రియ పూర్తి కాకపోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అక్రిడిటేషన్ ఆలస్యంతో హెల్త్‌కార్డులు, ఇతర సంక్షేమ ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా వృత్తిలో కొనసాగుతున్న వారికి సైతం ఇదే పరిస్థితి ఎదురుకావడంపై ప్రశ్నలు లేవనెత్తారు. అనంతరం కలెక్టర్ అంకిత్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా, సంబంధిత అధికారులను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మొగిలిపాక మురళీకృష్ణ, చింతల చిరంజీవి, కొండ జంపన్న తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూ ఐజే యూ నాయకులు నాగచంద్ర, కోలా కుమార్ సంఘీభావం తెలిపారు.

# రేబిస్ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్‌నే ప్రధాన మార్గం**

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త)

రేబిస్ వ్యాధి నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులకు నిర్వహించిన రేబిస్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ...రేబిస్ వైరస్ వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధి అని, ప్రధానంగా సోకిన జంతువుల కాటు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే రేబిస్ మరణానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే కుక్కలకు దూరంగా ఉండాలని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు.

కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో బాగా శుభ్రంగా కడగాలని, అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్ అత్యంత ముఖ్యమైన మార్గమని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీటిని చూసినా లేదా తాగేందుకు ప్రయత్నించినప్పుడు భయం (హైడ్రోఫోబియా), గాలికి భయం (ఏరోఫోబియా), అసహజ ప్రవర్తన వంటి లక్షణాలు రేబిస్‌లో కనిపించే అవకాశం ఉందని వివరించారు. సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న రేబిస్ అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలకు రేబిస్ వ్యాధి, నివారణ చర్యలు, వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రేబిస్‌ను నివారిద్దాం... ప్రాణాలను కాపాడుకుందాం అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.

# భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ డిమాండ్

రఘునాధపాలెం, ప్రభాతవార్త సెప్టెంబర్ 28:

భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలనీభగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల. రమేష్, మండల అధ్యక్షుడు గుండ్ల. అశోక్ పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోనీ రఘునాధపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీ, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ నేటి యువత భగత్ సింగ్ చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం




ఉందని వారు పేర్కొన్నారు. భగత్ సింగ్ కలలుగన్న దోపిడీ రహిత, సమానత్వ సమాజ నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదని, అందుకోసం యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చదువుకున్న ప్రతి యువకుడికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని, విద్యా-వైద్య రంగాలను వ్యాపార వస్తువులుగా కాకుండా ప్రజల హక్కులుగా గుర్తించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షి ంచి ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను నిలిపివేయాలని కోరారు. సమాజంలో పెరుగుతున్న సామాజిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే మత విద్వేషాలు, విభజన రాజకీయాలు దేశ ఐక్యతకు ప్రమాదకరమని పేర్కొంటూ, భగత్ సింగ్ నిలబెట్టిన లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలనీభగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్ బాలకృష్ణ, షేక్ మహమూద్, కంపల్లి కళ్యాణ్, మామిడి చెట్ల భగత్ సింగ్, ఎం కృష్ణ, జగన్, మోహిత్ కుమార్, మాజీద్ అలీ ఖాన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

## ఐటీడీఏ పీవోకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వినతి

ఏటూరునాగారం, ప్రభాతవార్త, సెప్టెంబరు 28:

ఏజెన్సీ ప్రాంతాల్లో మత్స్యవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజన మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి, వారి జీవనోపాధిని మెరుగుపరచాలని కోరుతూ ఆదివాసీ గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఐటీడీఏ ఏటూరునాగారం పీవోకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకుడు సిద్దబోయిన సురేందర్ ఆధ్వర్యంలో మత్స్యకారులు తమ సమస్యలు, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

### ప్రధాన డిమాండ్లు ఇవే..

ఆదివాసీ గిరిజన మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా వలలు, తెప్పలు అందించాలి.

మత్స్య ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు ఏటూరునాగారంలో ఫిష్ రిటైల్ మార్కెట్ ఏర్పాటు చేయాలి. ఇందుకోసం ఐదు ఎకరాల భూమి కేటాయించాలి. చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి. ఐటీడీఏ పరిధిలో ఫిష్ సీడ్, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, దాని నిర్వహణ బాధ్యతలను గిరిజన మత్స్యకారులకు అప్పగించాలి. జీఓఎంఎస్-4 ప్రకారం ఆదివాసీ గిరిజన మత్స్యకారులకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోని నీటి వనరుల్లో చేపలు పట్టుకునే హక్కు కల్పించాలి. ఇందుకు లక్నవరం ప్రాంతాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

జిల్లా మత్స్యకార సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ,



దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి.

ఏటూరునాగారం ఐటీడీఏ కేంద్రంగా ప్రత్యేక మత్స్యశాఖ అధికారిని నియమించాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో మత్స్యవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని మత్స్యకారులు కోరారు. చేపల ఉత్పత్తి, నిల్వ, విక్రయాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. తమ డిమాండ్లపై ఐటీడీఏ అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలం భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమరం చంద్రయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు మల్లెల నాగేశ్వరరావు, మడప శ్రీను, పాయం రాఖేష్, గుమ్మడి యర్రయ్య, ఈసం సారయ్య, చింత చందర్‌రావు, పాయం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగున్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

వివిధ పోలీస్ స్టేషన్‌లలో కానిస్టేబుల్‌గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన 13 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కు ఆరుగురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు బదిలీపై వెళ్ళనున్నారు. ఉద్యోగున్నతి పొందిన వారిలోటి.శ్రీనివాసరావుకె శ్రీనివాస్ఎం. రవి కుమార్‌కె. ముత్తత్యో.వడ్డే కిషోర్ఎన్ కరుణాకర్ రావుఎం. నవజీవన్ కుమార్‌డి. సుశీల్ కుమార్‌డి. ఆలుడి.శ్రీనివాసరావుజి. రవి కుమార్ఎం. సీతారామ రాజుజె.సర్ధార్ సింగ్ ఉన్నారు.

# గురుకులాల్లో భద్రతకు ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త సెప్టెంబరు 28:

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో ఆయన రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌక ర్యాలపై సమీక్షించారు. ములుగు నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. గురుకులాలు, వసతిగృహాలను కలెక్టర్లు తరచూ ఆకస్మికంగా తనిఖీ చేయాలని, ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు-విద్యార్థుల హాజరు, తాగునీరు, మౌలిక వసతులను పరిశీలించాలని సీఎస్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శీతాకాలం దృష్ట్యా విద్యార్థులకు వెచ్చని నీరు, దుప్పట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు. దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందించాలని, డ్యాష్‌బోర్డ్, ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలోని గురుకులాలు, వసతిగృహాలు, కేజీబీవీలు, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రమైన తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత కల్పించాలని సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

# బార్ లైసెన్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానయ్య

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

తెలంగాణ ఎక్సైజ్ రూల్స్ 2005 ప్రకారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఒక (01) 2బి బార్ ఏర్పాటుకు సంబంధించి ప్రియర్ క్లియరెన్స్ మంజూరు కోసం ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్. జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు.!!కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఉత్తర్వుల మేరకు ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అన్నారు. దరఖాస్తు రుసుము ఒక లక్ష రూపాయలు వుంటుందని, దరఖాస్తులు తేదీ: 12.10.2026 లోగా సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయం, ఖమ్మం, ఉప కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, ఖమ్మం, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, హైదరాబాద్, తెలంగా!!ణ కార్యాలయంలో సమర్పించవచ్చునని తెలిపారు. ఇతర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ tgbcl.telangana.gov.in ను చూడగలరని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసుఎల్లయ్య భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బాంబు వేసి, లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన సాండర్స్ ను హతమార్చి, చివరికి ఉరికొయ్యను సైతం నవ్వుతూ ఆహ్వానించిన ధీరుడని తెలిపారు. భగత్ సింగ్ ఆశయాలు, త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కుంట సహదేవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరేడ్ల రాంబాబు, సీనియర్ నాయకులు మద్దెల వెంకటేశ్వర్లు, ఎల్లబోయిన నరేష్, బోయిన నరేష్, లాజర్, శివ, దుర్గేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓట్లు నమోదు చేసుకోండి : శెట్టి

ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 28(ప్రభాత వార్త )



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పట్టభద్రులు వారి ఓట్లు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు తె లి పా ర ు . త్వ ర లో జరగనున్న ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రులు అందరూ తమ తమ ఓట్లను నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వారా మీరు మీ కుటుంబంలోని గ్రాడ్యుయేట్ లు మరియు మీకు తెలిసిన మీ స్నేహితులను అందరిని వారి వారి ఓట్లను నమోదు చేసుకునే ప్రక్రియల్లో ఉండాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రులు కోరడం జరిగింది.. ఏదైనా ఒక డిగ్రీ పూర్తి చేసిన వారు ప్రతి ఒక్కరు కొత్త ఓటును నమోదు చేసుకొని రాబోయే పట్టభద్రుల ఎన్నికలకు సంపూర్ణ మద్దతు తెలియచేయవలసిందిగా శెట్టి రంగారావు కోరారు..నేటి నుండి ప్రారంభం అయ్యి నవంబర్ 06 వరకు కొనసాగుతుందని తెలిపారు.